అందువలనే పిక్‌నిక్ చేసుకున్నారు. సదా ప్రభుఫలం తినే అధికారులకు, సదా బ్రహ్మాబాబా సమానంగా సెకనులో వ్యాపారం చేసేవారికి, ప్రతి కర్మలో కర్మయోగి, బ్రహ్మాబాబాను అనుసరించేవారికి, ఈవిధంగా బాబా సమానమైన విశేషాత్మలకు, నలువైపుల ఉన్న సంఖ్యకు మరియు లక్షణాలు కలిగిన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగీ మర్యాదలపై నడవడమే పురుషోత్తములుగా అవ్వటం ...... 21-4-83

సదా ఆత్మిక స్థితిలో స్థితులు చేసేటువంటి, సమర్ధస్థితి యొక్క హంసాసనంపై స్థితులు చేసే త్రికాలదర్శి బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా మర్యాదా పురుషోత్తమ పిల్లలందరినీ చూస్తున్నారు. సంగమయుగం యొక్క మర్యాదలే పురుషోత్తములుగా చేస్తాయి. అందువలనే మర్యాదా పురుషోత్తములు అంటారు. ఈ తమోగుణి మనుష్యాత్మల నుండి మరియు తమోగుణి ప్రకృతి యొక్క వాయుమండలం మరియు తరంగాల నుండి రక్షించుకునే సహజసాధనం - ఈ మర్యాదలు. మర్యాదలలో ఉండేవారు సదా శ్రమ నుండి రక్షంచబడతారు. మర్యాదల యొక్క రేఖ నుండి సంకల్పంలో, మాటలో, కర్మలో బయటికి వచ్చినప్పుడే శ్రమ చేయవలసి వస్తుంది. ప్రతి అడుగు కొరకు బాప్‌దాదా నుండి మర్యాదలు లభించాయి. అలా అడుగు వేయటం ద్వారా స్వతహాగానే మర్యాదా పురుషోత్తములుగా అవుతారు. అమృతవేళ నుండి రాత్రి వరకు మర్యాదపూర్వక జీవితం గురించి బాగా తెలుసు. ఆవిధంగా నడుచుకోవడమే పురుషోత్తములుగా అవ్వటం. పురుషోత్తములు అంటే సాధారణ పురుషులు కంటే ఉత్తములు. శ్రేష్టాత్మలైన మీ యొక్క మొదటి విషయం - స్మృతి ఉత్తమంగా ఉందా? అని పరిశీలన చేసుకోండి. స్మృతి ఉత్తమంగా ఉంటే వృత్తి మరియు దృష్టి, స్థితి స్వతహాగానే శ్రేష్టంగా ఉంటాయి. స్మృతిలో మర్యాదరేఖ తెలుసా? నేను కూడా శ్రేష్టాత్మ మరియు అందరు ఒకే శ్రేష్ట బాబా యొక్క శ్రేష్టాత్మలు. రకరకాల ఆత్మలు, రకరకాల పాత్రలు అభినయిస్తున్నారు ఈ మొదటి పాఠం స్వతహాగా స్మృతి స్వరూపంగా ఉండాలి. దేహాన్ని చూస్తూ కూడా ఆత్మను చూడాలి. ఈ సమర్ధ స్మృతి ప్రతి సెకను స్మృతిలోకి వస్తే స్మృతిస్వరూపంగా అయిపోతారు. నేను కూడా ఆత్మ, వీరు కూడా ఆత్మ అని కేవలం స్మరణ చేయటం కాదు కానీ నేను కూడా ఆత్మనే, వీరు కూడా ఆత్మే అని అనుభవం చేసుకోవాలి. ఈ మొదటి స్మృతి యొక్క మర్యాదయే స్వయాన్ని సదా నిర్విఘ్నంగా చేస్తుంది మరియు ఇతరులకు కూడా ఈ శ్రేష్టస్మృతి యొక్క, సమర్ధ స్వరూపం యొక్క తరంగాలు వ్యాపింపచేయడానికి నిమిత్తంగా అవుతుంది దీని ద్వారా ఇతరులు కూడా నిర్విఘ్నంగా అవుతారు.

పాండవులు కలయిక జరుపుకునేటందుకు వచ్చారు కానీ కలయికతో పాటు వెనువెంట మొదటి మర్యాదారేఖకు పునాది అయిన "స్మృతిభవ" యొక్క వరదానాన్ని సదా వెంట తీసుకువెళ్ళాలి. స్మృతిభవయే సమర్ధభవ. ఏదైతే విన్నారో దాని సారం ఏమి తీసుకువెళ్తారు? స్మృతిభవగా అవ్వటమే సారం. ఈ వరదానాన్ని సదా అమృతవేళ రివైజ్ చేసుకోవాలి. ప్రతి కార్యం చేసేముందు ఈ


Created by Universal Document Converter

వరదానం యొక్క సమర్థస్థితి యొక్క ఆసనంపై కూర్చుని అది వ్యర్థమా లేక సమర్థమా అనేది నిర్ణయించి అప్పుడు కర్మలోకి రావాలి. కర్మ చేసిన తర్వాత ఆది నుండి అంతిమం వరకు కర్మ సమర్థంగా ఉందా? అని పరిశీలన చేసుకోండి. కొంతమంది పిల్లలు కర్మ యొక్క ఆది సమర్థస్వరూపంతో ప్రారంభిస్తున్నారు కానీ మధ్యలో సమర్థంలో వ్యర్థం లేక సాధారణకర్మ ఎలా జరుగుతుంది, సమర్థానికి బదులు వ్యర్థం యొక్క వరసలోకి ఏవిధంగా మరియు ఏ సమయంలో వెళ్ళారో కూడా తెలియటంలేదు. మరలా చివరిలో ఎలా చేయాలో అలా చేయలేదు అని ఆలోచిస్తున్నారు. కానీ ఫలితం ఏమయ్యింది! **కర్మ చేసేసిన తర్వాత ఆలోచించడం త్రికాలదర్శి ఆత్మల లక్షణం కాదు.** అందువలనే మూడు కాలాలలో స్మృతిభవ మరియు సమర్థభవ. ఏమి తీసుకువెళ్ళాలో అర్థమైందా! సమర్థస్థితి యొక్క ఆసనాన్ని ఎప్పుడు వదలకండి. ఈ ఆసనమే హంసాసనం. హంస యొక్క విశేషత - నిర్ణయశక్తి. నిర్ణయశక్తి ద్వారా సదా మర్యాదా పురుషోత్తమ స్థితిలో ముందుకు వెళ్తూ ఉంటుంది. ఈ వరదానం యొక్క "ఆసనం" మరియు ఈ ఈశ్వరీయ బిరుదు "మర్యాదా పురుషోత్తములు" ఈ రెండు వెంట ఉండాలి. మంచిది - ఈ రోజు కేవలం శుభాకాంక్షలు ఇచ్చే రోజు. సేవకి వెళ్తున్నారంటే శుభాకాంక్షల రోజు కదా! లౌకిక ఇంటికి కాదు, సేవాస్థానానికి వెళ్తున్నారు. కొంగల మధ్యకు వెళ్తున్నారు కానీ సేవార్థం వెళ్తున్నారు. కర్మబంధనగా భావించకూడదు, సేవాసంబంధంగా భావించాలి. కర్మబంధన పూర్తి చేసుకోవడానికి కూర్చోలేదు, సేవాసంబంధం నిలుపుకునేటందుకు కూర్చున్నారు. కర్మబంధన కాదు, సేవాసంబంధం. మంచిది.

సదా వ్యర్థాన్ని సమాప్తి చేసుకుని సమర్థస్థితి యొక్క ఆసనంపై స్థితులయ్యే వారికి, ప్రతి కర్మను త్రికాలదర్శి శక్తితో మూడు కాలాలను సమర్థంగా చేసుకునే వారికి, సదా, స్వతహాగా ఆత్మికస్థితిలో స్థితులయ్యేటువంటి మర్యాదా పురుషోత్తమ శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఆత్మిక వ్యక్తిత్వం .....24-4-83

కుమారుల బట్టీలో ప్రాణ అవ్యక్త బాప్‌దాదా తెలియచేసిన మధుర మహావాక్యాలు:-

ఈరోజు బాప్‌దాదా విశ్వంలో సర్వాత్మలకు ప్రత్యక్షఋజువు చూపించే పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. ఈ రోజు శ్రేష్ఠాత్మలైన కుమారుల నుండి బ్రహ్మాకుమారులు, తపస్వీకుమారులు, రాజఋషి కుమారులు, అన్ని త్యాగాల ద్వారా భాగ్యం పొందే కుమారుల సంఘటన. కానీ బ్రహ్మాకుమారులు డబల్ శక్తిశాలి కుమారులు. ఒకటి - శారీరకశక్తి, రెండు - ఆత్మికశక్తి. సాధారణ కుమారులైతే శారీరకశక్తి మరియు వినాశివృత్తి యొక్క శక్తితో ఉంటారు. బ్రహ్మాకుమారులు అవినాశి ఉన్నతోన్నతమైన మాస్టర్ సర్వశక్తివాన్ వృత్తి యొక్క శక్తిశాలి ఆత్మలు. **ఆత్మ పవిత్రతాశక్తితో ఏది కావాలంటే అది చేయగలదు.** బ్రహ్మాకుమారుల సంఘటన విశ్వపరివర్తకుల సంఘటన. ఈవిధంగా అందరు మిమ్మల్ని మీరు శక్తిశాలిగా భావిస్తున్నారా? మిమ్మల్ని మీరు పవిత్రత యొక్క జన్మసిద్ధ అధికారం పొందిన అధికారి ఆత్మగా భావిస్తున్నారా? బ్రహ్మాకుమార్ అంటేనే అర్థమే పవిత్రకుమార్. బ్రహ్మాబాబా దివ్యజన్మ ఇస్తూనే "పవిత్రభవ, యోగీభవ"

Created by Universal Document Converter